

www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 10, ఫిబ్రవరి 2026
పేజీలు:4

# తొర్రూరు గడ్డ ఝాన్సీరెడ్డి అడ్డా..



మాస్ స్పీచ్‌తో ప్రత్యర్థులను రఫ్ఫాడించిన ఝాన్సీరెడ్డి

- పది వేల మందితో హోరెత్తిన భారీ బైక్ ర్యాలీ..
- కార్నర్ మీటింగ్‌కి పట్టణానికి కదిలి వచ్చిన జనం
- గజమాలలతో తమ అభిమాన నాయకురాళ్లకు పెద్ద ఎత్తున స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు
- ఇది ఎన్నికల ప్రచారం కాదు.. విజయోత్సవ సభలా ఉంది..
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

2



# ముగిసిన ప్రచారపర్వం..

- తాయిలాల పంపకానికి వేళాయె!

వనపర్తి ప్రతినిధి,
(నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 9:

మునిసిపల్ ఎన్నికల ప్రచారం ముగియడంతో ఓటర్లను ఆకర్షించేందుకు అభ్యర్థులు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. సోమవారం సాయంత్రం నుండి ఆత్మీయుల నుండి మొదలుకొని తెలిసిన వారి ద్వారా నజరాణాలు ఇచ్చి పంపే పనిలో అభ్యర్థులు నిమగ్నమయ్యారు. కొన్ని వార్డుల్లో కోడ్ ఆధారంగా వసూళ్ల పర్వం కొనసాగుతుండగా మరికొన్ని వార్డుల్లో తెలిసిన కిరాణం షాపులు, బట్టల దుకాణాలు, చిన్నచిన్న కొట్లు, మిర్చి బండిలు, బిర్యానీ పాయింట్లు తదితర వాటిని ఆ అడ్డాలుగా చేసుకొని ఓటర్లను తమ పార్టీకి అనుకూలంగా మలచుకునేలా మసలుతున్నారు. ఈ క్రమంలోనే ప్రతి వార్డుల్లో పోటీదారులు అధికం కావడం ఓటర్ల నాడీని అంచనా వేయలేక ఏమాత్రం ఖర్చుకు వెనకాడకుండా డబ్బు పంపిణీకి, తాయిలాలు అందించేందుకు తహతహలాడుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఆయా వార్డుల్లో నిశ్శబ్దం నెలకొంది.





# తొర్రూర్ గడ్డ.. ఝాన్సీరెడ్డి అడ్డా..







**తొర్రూర్ టౌన్,**
**(నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 9:**

తొర్రూరు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ ప్రజల్లో రాజకీయ చైతన్యాన్ని రగిలించింది. సుమారు పదివేలమంది ప్రజలు, యువకులు, మహిళలు, పార్టీ కార్యకర్తలు ఈ ర్యాలీలో పాల్గొని కాంగ్రెస్ పార్టీకి తమ అండదండలు ప్రకటించారు. పట్టణ ప్రధాన వీధుల గుండా సాగిన ఈ బైక్ ర్యాలీ కాంగ్రెస్ జెండాలతో, నినాదాలతో తొర్రూరు పట్టణాన్ని హోరెత్తించింది. ప్రతి కూడలి వద్ద ప్రజలు స్వచ్ఛందంగా ర్యాలీలో చేరి, కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నినాదాలు చేయడం విశేషం. ఈ ర్యాలీ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం దిశగా సాగుతోందన్న స్పష్టమైన సంకేతాలను ఇచ్చింది. ర్యాలీ అనంతరం హరిపిరాల క్రాస్ రోడ్ వద్ద పెద్దఎత్తున ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రజల కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి కేటీఆర్‌కు లేదు. పదేళ్ల అధికారంలో ఉండి ప్రజలకు ఏం చేశారో ముందుగా చెప్పాలి. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన వారు ఇప్పుడు నీతులు చెప్పడం హాస్యాస్పదం అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే పైచేయి. పట్టణ ప్రజలు ఇప్పటికే ఆలోచించి నిర్ణయం తీసుకున్నారు. అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజా సంక్షేమం కోసం పని చేసే కాంగ్రెస్ అభ్యర్థులనే గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు అని ధీమా వ్యక్తం చేశారు. అలాగే, పట్టణ ప్రజలు మాయమాటలకు మోసపోవద్దు. గత 10 సంవత్సరాలుగా దయాకరరావు ప్రజలను మోసం చేశారు. ఇప్పుడు మళ్లీ మాయ మాటలతో మీ ముందుకు వస్తున్నారు. తస్మాత్ జాగ్రత్త అంటూ ప్రజలను అప్రమత్తం చేశారు. మున్సిపాలిటీలో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం వంటి కీలక సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకుంటుందని, పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే పైచేయి. ప్రజలు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. కానీ బీఆర్ఎస్ నేతలు మళ్లీ మాయమాటలతో ప్రజల ముందుకు వస్తున్నారు. గత పది సంవత్సరాలుగా దయాకరరావు ప్రజలను మోసం చేశారు. ఆ మోసాల్ని ప్రజలు మరిచిపోలేదు. తస్మాత్ జాగ్రత్త అంటూ ఘాటుగా హెచ్చరించారు. ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి మాట్లాడుతూ.. ప్రజల కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి కేటీఆర్‌కు లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసింది. అదే విశ్వాసం ఈరోజు తొర్రూరులో స్పష్టంగా కనిపిస్తోంది అని అన్నారు. ఈ భారీ బైక్ ర్యాలీ, కార్నర్ మీటింగ్‌కు వచ్చిన జనసమూహాన్ని చూస్తుంటే ప్రజలు పూర్తిగా కాంగ్రెస్ వైపే ఉన్నారని అర్థమవుతోంది. మీ అందరినీ చూస్తుంటే నాకు చాలా సంతోషంగా ఉంది అని ఝాన్సి రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు, మండల నాయకులు, కౌన్సిలర్ అభ్యర్థులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్, యువ కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరూ ఏకగ్రీవంగా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా సమిష్టిగా పని చేయాలని సంకల్పం ప్రకటించారు.



# కబ్జా కోరుకు బుద్ధి చెప్పండి

**-దోచుకునేందుకే మునిసిపాలిటీని ఏలాలని చూస్తున్నాడు.**

**-దేవాదాయ భూములు, గుట్టలు, మట్టి మాయం చేసినట్లే మునిసిపాలిటీని ఆగం చేస్తాడు.**

**-నిరంజన్ రెడ్డి ఇచ్చే డబ్బులు తీసుకొని కాంగ్రెస్ కు ఓటెయ్యాలి.**

**-వనపర్తిలో రెండేళ్లలో రెండు వేల కోట్ల అభివృద్ధి పనులు.**

**-రాష్ట్ర ఎక్సైజ్, పర్యావరణ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.**



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ (జి. శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి)

వనపర్తి నియోజకవర్గంలో దేవాదాయ భూములు, గుట్టలు, మట్టిని మాయం చేసి సంతను చెరబట్టినట్లే మునిసిపాలిటీని దోచుకునేందుకు నిరంజన్ రెడ్డి తనతో ఉండే బ్లాక్ మనీతో ఎలాగైనా మునిసిపల్ పీఠాన్ని దక్కించుకోవాలని చూస్తున్నాడని రాష్ట్ర ఎక్సైజ్, పర్యావరణ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు. సోమవారం ఎన్నికల ప్రచార చివరి రోజున పాలిటెక్నిక్ కళాశాల గేట్ ఎదురుగా ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వనపర్తి లో నిరంజన్ రెడ్డి లాంటి రాజకీయ నాయకులు రాజకీయాలకు ఏమాత్రం సరిపోరని ఆయన దోపిడీ చూడలేకే ప్రజలు ఒక్కసారికే విసుగు చెందడంతో ఎమ్మెల్యే మేఘారెడ్డి రూపంలో ఆయనను బండకేసి కొట్టి ఇంటికి పంపారని విమర్శించారు. పొరపాటున కూడా బిఆర్ఎస్ కు ఓటు వేస్తే శవాలపై పేలాలు ఏరుకున్నట్లుగా మునిసిపాలిటీని దోచుకుని ప్రజల అవసరాలు తీర్చేందుకు ఏమాత్రం చొరవ చూపలేరని మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల కారణంగానే కళ్యాణ లక్ష్మికి తులం బంగారం ఇవ్వలేకపోతున్నామని కేవలం బిఆర్ఎస్ చేసిన అప్పులకు వడ్డీయే రెండేళ్లలో లక్షాయాభై వేల కోట్లు చెల్లించామని చెప్పారు. వనపర్తి మున్సిపాలిటీ కాంగ్రెస్ హస్తగతమైతే ఎమ్మెల్యే మేఘ రెడ్డికి మంచి పేరు వస్తుందని తద్వారా ఈ ప్రాంత అభివృద్ధికి మరిన్ని నిధులు తెచ్చేందుకు ప్రజాబలం ఇచ్చినట్లు అవుతుందని చెప్పారు. రెండేళ్ల కాలంలోనే ఒక్క వనపర్తి పట్టణంలోనే 850 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారని ప్రశంసించారు. అవినీతి లేకుండా



నీతివంతమైన పాలన అందించాలంటే నిరంజన్ రెడ్డి ఇచ్చే రెండు, మూడు వేలు అవినీతి సొమ్ము తీసుకొని కాంగ్రెస్ కు ఓటేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, ఎన్నికల పరిశీలకులు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవం

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఫిబ్రవరి 9

'సంఘమే శరణ్యం, అది లేకుంటే అరణ్యం' అనే నినాదంతో సంఘాన్ని ముందుకు నడిపించడం సంతోషకరంగా ఉందని పీఆర్టీయూ మండల అధ్యక్షుడు గంగిశెట్టి రమేష్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంఆర్సీ భవనంలో పీఆర్టీయూ వ్యవస్థాపకులు సామల యాదగిరి జయంతిని పురస్కరించుకుని సంఘం ఆవిర్భావ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పీఆర్టీయూ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మండల విద్యాశాఖాధికారి బుధారపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎండీ యాకుబ్ పాషా తో కలిసి మాట్లాడారు. నేడు ఉపాధ్యాయులు సాధించుకున్న హక్కులు పీఆర్టీయూ కృషి ఫలితమే అని పునరుద్ఘాటించారు. పీఆర్టీయూ సంఘం ఉపాధ్యాయ లోకానికి కల్పవృక్షం లాంటిదని అన్నారు. ఉపాధ్యాయుల హక్కుల సాధనకు సంఘం ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. పీఆర్టీయూ అత్యధిక సభ్యత్వం గల ఉపాధ్యాయ సంఘం అని కొనియాడారు. పెండింగ్ డీఏ లు, పీఆర్సీ, 317, 190, +టా లు, పెండింగ్ బిల్లులు, టెట్ వంటి సమస్యల సాధన కోసం సంఘం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు శివరాత్రి అంజయ్య, సత్యనారాయణ, జిల్లా బాధ్యులు శ్రీధర్, వేణుమాధవ్,హావాణి, శ్రీను, రమేష్, మండల బాధ్యులు విద్యాసాగర్, రజిత, బాల రాజు, ఉమాదేవి, సత్యనారాయణ, కవిరాజు, కన్న వెంకట శ్రీనివాసరావు, రాజలింగం, సదయ్య, కరుణ, సువర్ణ,అంబా భవాని, జక్రా సంతోష్ పాల్గొన్నారు.

# పోటా పోటీ ప్రచారం విజయం ఎవరిదో

## పట్టణంలో జన సంద్రోహంతో భారీ ర్యాలీ

## మద్యం నగదు పైనే అభ్యర్థుల ఆశలు



కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 09:

మున్సిపల్ ఎన్నికల ప్రచార గడువు ముగియడంతో అధికార కాంగ్రెస్ తో పాటు ప్రతిపక్ష టిఆర్ఎస్ భాజపాల ప్రచారం తారాస్థాయికి చేరుకుంది. ప్రధాన పార్టీల ముఖ్య నాయకుల రంగప్రవేశంతో మున్సిపల్ పోరు రసవత్తరంగా మారింది. ప్రచారం ఐదు గంటల వరకే ఉండడంతో అభ్యర్థులు ఇంటింటి ప్రచారం ముమ్మరం చేసి తన బలబలాలను భారీ ర్యాలీలతో పట్టణంలో ప్రధాన వీధులలో ప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్ లో ....
అధికార కాంగ్రెస్ గెలుపు బాధ్యతలు ఎమ్మెల్యేలకే అప్పగించడంతో ఎమ్మెల్యేనే అన్ని తానే ప్రచారం నిర్వహించారు. కల్వకుర్తి, ఆమనగల్ మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తున్నారు. పలు వార్డులలో రెబల్స్ అభ్యర్థుల భయం పట్టుకుంది.

టిఆర్ఎస్ లో.... కల్వకుర్తి టిఆర్ఎస్ లో సమన్వయ లోపం, పలు వార్డుల్లోని ద్వితీయ శ్రేణి నాయకుల అసంతృప్తి రెబల్స్ అభ్యర్థులు ఉండటంతో టిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు పై ప్రభావం ఉండనుందని అభ్యర్థులు ఆలోచనలో పడ్డారు.

భాజపా లో.... కల్వకుర్తిలోని పలు వార్డులలో భాజపా అభ్యర్థులకు గెలుపు అవకాశాలు ఉన్న రిజర్వేషన్ల మార్పుతో రెండు మూడు వార్డులు మినహా మిగతా వార్డులలో ప్రచారంలో దూసుకుపోలేకపోయారు.

మద్యం నగదు పైనే అభ్యర్థుల ఆశలు
కల్వకుర్తి మున్సిపాలిలో 22 వార్డులు ఉండగా అందులో 11 వార్డులు జనరల్ కు కేటాయించగా మిగిలిన 11 వార్డులలో ఎస్సీ ఎస్టీ బీసీలకు కేటాయించారు. 22 వార్డులలో గల ప్రధాన పార్టీ అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు సైతం మద్యం నగదు పంపిణీ పైనే ఆశలు పెట్టుకున్నారు. ప్రచారం నేటి సాయంత్రం ఐదు గంటలకు ముగియడంతో ఓటర్లను మద్యం నగదుతో మచ్చిక చేసుకునేందుకు కలిగిన అవకాశాలను సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ప్రత్యర్థి అంచనాలను అధిగమించేలా ప్లాన్ సిద్ధం చేసుకుంటున్నారు. ప్రచారం ముగియడంతో గెలుపు మాదేనని కాంగ్రెస్, అధిక స్థానాలు సాధించి మున్సిపల్ పీఠం సొంతం చేసుకుంటామని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఎవరికి వారే అంచనాలు వేసుకుంటూ ఓటర్లను ఆకర్షించేందుకు తమ తమ ప్రయత్నంలో మ-ుమ్మారం చేశారు.



# 8వ వార్డు అభ్యర్థిని ఆశీర్వదించిన అఘోరి బాబా

ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ ఫిబ్రవరి 9

8 వ వార్డు అభ్యర్థి రేణుక శ్రీనివాస్ గౌడ్ ను ఉత్తరాఖండ్ కు చెందిన అఘోరి బాబా ఆశీర్వదించడం జరిగింది. ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న తరుణంలో అటువైపుగా వెళుతున్న అఘోరి బాబా శ్రీనివాస్ గౌడ్ దగ్గరికి వచ్చి ఎన్నికల భారీ మెజార్టీతో విజయం సాధిస్తావని బాబా ఆశీర్వదించడం జరిగింది. ఈ సందర్భంగా అభ్యర్థి రేణుక శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడమే`న లక్ష్యం అని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించినట్లయితే వార్డును అన్ని రకాలుగా అభివృద్ధి పరుస్తానని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సహకారంతో వార్డుల్లోకి నిధులు తీసుకొచ్చి వార్డులో ఎటువంటి సమస్య లేకుండా చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. ప్రచారంలో వార్డు ప్రజలు వారి సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉమ్మడి మెదక్ జిల్లా రాందాస్ చౌరస్తా వద్ద మున్సిపల్ ఎన్నికల ప్రచారం రూపొందుతుంది

మెదక్ జిల్లా ఫోకస్ న్యూస్ ప్రతినిధి. సంగి నరసింహులు.



మెదక్ జిల్లా లోని రాందాస్ చౌరస్తా వద్ద మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న మాజీ శాసనసభ సభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు రావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేపట్టడం జరిగింది. కాంగ్రెస్ పార్టీకి ప్రతిష్టమైన క్యాడర్ ఉందన్నారు. మన నిధులు హరీష్ రావు తీసుకుపోయి గజ్వేల్ సిద్దిపేట సిరిసిల్లకు తరలించారని అన్నారు. ఇప్పుడిప్పుడే మెదక్ అభివృద్ధి చెందుతుందని అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వము దళిత బంధు బీసీ బందు దళితులకు మూడె కరాల భూమి ఇస్తానని ఇవ్వలేదన్నారు మేము వచ్చాక రేషన్ కార్డు ఇచ్చామని ప్రతి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని తెలిపారు. గత పది నెలల్లో 200 కోట్ల పని చేశామని అన్నారు రెండేళ్లలోనే 200కోట్లు తెచ్చాము ప్రతి గ్రామాలలో సన్న బియ్యం ఇస్తున్నాము ఇందిరమ్మ పోటీ చేసిన జిల్లా మెదక్ అని మరొకసారి గుర్తించారు. ఏడుపాయల అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి 35 కోట్లు ఇచ్చారు గత ప్రభుత్వంలో పరిమితమయ్యాయి. అదేవిధంగా మెదక్ చర్చికి 30 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు చేసాం, మెదక్ లో మూడు అర్బన్ హెల్త్ సెంటర్లు ఇచ్చాం , మెదక్ కిల అభివృద్ధికి నాలుగు కోట్లు పెట్టాము. టిఆర్ఎస్ ప్రభుత్వం ఏమి చేయలేదు. 200 కోట్లతో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు చేశాం. ఈ అభివృద్ధిని చూసి హరీష్ రావు అడ్డుపడుతున్నారు. మరో రెండు నెలల్లో కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని తెలిపారు. మెదక్ పట్టణంలో మునిసిపాలిటీ లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం .500 ఇండ్లు ఇస్తామని మంత్రి గారు తెలిపారు.




మరో మూడేళ్లలో మూడు వేల కోట్లు తెస్తా, 3000 కంటి ఆపరేషన్లు చేయించా, నియోజకవర్గంలో వేయి బోర్లు వేయించామనీ అంతేకాకుండా సొంత నిధులతో కూడా అభివృద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ నాయకులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆదరించండి అభివృద్ధి నా బాధ్యత



## సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో రాష్ట్రంలో గల మున్సిపాలిటీలకు ఆదర్శంగా కల్వకుర్తి మున్సిపాలిటీ తీర్చిదిద్దుతా

## కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 09:



కల్వకుర్తి మున్సిపాలిటీ 22 వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని మున్సిపాలిటీ అభివృద్ధి నా బాధ్యత అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచార గడువు సోమవారంతో ముగియడంతో కల్వకుర్తి పట్టణంలోని ప్రధాన రహదారిలో భారీ జన సంద్రోహంతో ర్యాలీ నిర్వహించి హైదరాబాద్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కల్వకుర్తి ప్రాంత ముద్దుబిడ్డ కావడం కల్వకుర్తి ప్రాంత అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని, సీఎం సహకారంతో కల్వకుర్తి మున్సిపాలిటీని రాష్ట్రంలోని మున్సిపాలిటీలకు ఆదర్శ మున్సిపాలిటీగా ప్రథమ స్థానంలో ఉండే విధంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నోచుకోని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం



ఈ రెండు సంవత్సరాలలో 70 కోట్ల నిధులతో అనేక అభివృద్ధి పనులను చేసిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. రానున్న రోజులలో అనేక సంక్షేమ పథకాలు పేదలకు అందే విధంగా ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తామని పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే తెలిపారు. కల్వకుర్తి మున్సిపాలిటీ పీఠాన్ని కాంగ్రెస్ సొంతం చేసుకుంటుందని, కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్నర్ సమావేశంలో పొల్యూషన్ బోర్డు సభ్యులు బాలాజీ సింగ్, విద్య కమిషన్ సభ్యులు వెంకటేష్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపాలిటీ 22 వార్డుల కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.